ఆంధ్రభూమి వినోదాన్యాసాంతపత్రి

ఆదివారం 22-1 1967

"తెల్లవారని రాత్రి"

కథానిక

ఎక్కడో చుక్క రాలింది.

విశ్వం తలెత్తాడు. జీవనాకాశంలో ఏ నక్షత్రం కోసం అన్వేషిస్తూ వచ్చాడో అది రాలిపోయింది.

రాతి గడవాలి....అందుకు ఎన్ని యుగాల క్షణాలు పరుగెత్తాలి!

ఒక నాడు....

చంద్రుని చల్లని వెన్నెల తారల కాంతికి స్థానం లేకుండా చేసింది. మరో నాడు....

నెలరేడు లేకుండానే వెన్నెలరాజ్యం చేసింది....కొన్ని నాళ్ళు.... వసంతం రాకున్నా వాసంతం కలగానం చేసింది.... ఋతులు లేకున్నా వీణరాగమాధురి ఝరిని స్రవింప చేసింది....మనసు తానే మురళీ రవమై, తానే రాధయై ఆనందంగా నాట్యమాడింది. జీవితం స్వప్న సరణిలో సుందర వనంలో కొన్ని మధురక్షణాలు యావాన్ని ఆవుకొని నిలిచిపోయింది.... కాని....

కళ్యాణం ఒక్క దినమే, కాంతియావ జీవితమూ....

మెరుపు ఒక్కక్షణమే. బాట చివర వరకూ....అయినా తలపు ఎన్ని క్షణాలు నిలుస్తుంది....అనుభవ మాధుర్యము ఎన్ని లోతాలు కలుపుతుంది!

* * * *

మంజుల!

ఈ పేరొక్కటే ఆలాపన....ఆరూపమే ఆరాధన....మనసు నిలవదు....మళ్ళీ మళ్ళీ పరుగులు తీసికలుసుకొంటుంది. ఆ సుందరమైన మజిలీని అక్కడనిశ్శబ్దంగా చైతన్య రహితంగా నిలిచిపోతుంది. నిర్నిమేషంగా చూస్తుంది.

కల ప్రారంభిం.....

అది బృందావనం. మంజులతోనా? కాదు విహారిక. అరవిచ్చిన అరవిందాలు విశ్వం చేతిలో నిండుగా ఉన్నాయి. మంజుల నయనాలు ఎక్కడో దూరతీరాల్లో సంచరిస్తున్నాయి. విశ్వం చేతిలో పుష్పాలు ఆమె తల మీదుగా కలజలా రాలాయి. తేరుకొన్న మంజుల కిలకిలా నవ్వింది.

"నా విశ్వ!"

మృదువుగా పాలకాగంపై చుంబించింది. విశ్వం చేతిలో మంజుల! యుగ యుగాల నిరీక్షణ ఫలించిన రాధ సురభీ మోహనుని హస్తద్వయి పై ముగ్ధ మోహనంగా శయనించినట్లు.

"మంజులా! వేడ్కతరబడిగా ప్రయాణిస్తున్న బాటసారి గమ్యం చేరుకొన్నాడు ఏ విధంగా ఉంటాడు?"

'ఇప్పుడున్న నా విశ్వంలాగ!'

"మంజులా!" ఆమెను గాఢంగా ఎదకు హత్తుకున్నాడు. "మంజులా! నా స్వప్న మందారిని. నా శాంతి దేవతవి. శాశ్వతంగా ఇలాగే ఉండిపోదాం. నేను కోరేది ఇంతకంటే ఎక్కువేముంటుంది!' విశ్వం ఆనందం ఒక మహోధృత ప్రవాహం. శిఖర నిర్గత నిమగ్న.

విశ్వం మంజుల వడిలో విశ్రమించాడు. అది స్వర్గంలో పారిజాతపుష్పాలంకృత శయ్యకంటే మించినది.

మంజుల ముంగురులు సవరిస్తుంటే, సన్నగా, తియ్యగా పాడుతూ జోకొడ్తూంటే. 'స్వామీ!' అన్నపదం మోహనంగా సాగుతుంటే,..... కాలం స్తంభించింది. కమ్మని నిద్ర....జల పాతాలు లేని మందగమన మందాకిని.

ఇలా అంతం లేకుండా సాగే విశ్వం కలలు. అది నిజంకాక పోలేదు. అయితే ఎంతవరకూ.....?-మంజులను పెళ్ళి చేసుకున్నాడు.—

షర్టుటక్ చేసుకొని 'మంజులా! వాకోటు....'అంటూ ఆగిపోయాడు విశ్వం ఈజీచైర్‌లో కూర్చుని పత్రిక చదువుకుంటున్న మంజుల విసుక్కుంటూ లేచి కోటుతెచ్చి చేతివై పేసి గిరుక్కున వెనక్కు తిరిగింది. బూట్సు తొళ్ళు కట్టమని అడిగేందుకు భయపడ్డాడువిశ్వం.తనే పూర్తి చేసుకొని ఆఫీసుకెళ్ళాడు....ఆరోజంతా చిరాకు....

మంజులను తానిందుకా కావాలని పెళ్ళి చేసుకున్నది? ....రాత్రి చెప్పేయాలి!....ఏమని?

"మంజులా! నాది అమాయక హృదయం. ప్రతి చిన్న బాధకూ తల్లి లేని పసిపిల్లలా విలపిస్తుంది....అది అతి సున్నితమైంది. నీవు తప్పదాన్నర్థంచేసుకొనే వారెవరున్నారు నాకు?....దాన్ని నవ్వించాలి! ఆడించాలి ....మంజులా! పడ్పించకు!"

కాని చెప్పలేక పోయాడు. డైరీలో వ్రాసుకున్నాడు ..... స్నానం గదికి వెళుతూ కావాలనే మరచిపోయి. స్నానంచేశాక. 'మంజులా!....టవల్!' అంటాడు విశ్వం.

'అబ్బ! ఏం మనుషులండీ....స్నానం చేసేవారు టవల్ తెచ్చుకోకుంటేఎలా?" అంటూ ఆమె తెస్తుంది విసుగ్గా.

ఒకపారి హడావిడిగా క్యాంపు వెళ్ళటానికి సిద్ధమవుతున్నాడు విశ్వం. 'మంజులా!....చేతి తలకు సూదెక్కడ పోయిందో! నేను బట్టలు వేసుకున్నాను. చేతులకు అంటుతుంది....

'మరేం ఇంత అరవలా? రేయించుకుంటే ఒక దాన్ని పెట్టుకోగూడదూ' అంది ఆమె.

ఛీ! ఏం మనిషి! విశదించుకుంటే పుష్పాన్ని నలిపేస్తుంది. బాధపడ్తూనే వెళ్ళిపోయాడు....

'మంజులా! ఈరోజు పార్టీకి కెళుతున్నాను....నాకు బట్టలు కావాలి.నాతో రాకూ....నెలకు కేర్చుపుగాని'

ఈ మధ్య విశ్వం ఆమెతో మాటాడటానికే భయపడ్తున్నాడు. 'ఏమో బాబూ! వాకేం తెలియదు....మీకష్టం.' అంది ముభావంగా.

మనిషి ఆశిస్తాడు. ఆశించింది జరగాలని ఆతురతతో ఎదురు చూస్తాడు.అలా జరగనివాడు వేదనలూ వేదాంతాలూ మాత్రమే మిగులుతాయి

విశ్వానికి అంతులేని ఆలోచనలు; తాను కోరిన రంగు చీరలూ, బాకెట్టులూ ఆమె ఒక్కటీ కొనలేదు. కుట్టించుకోలేదు....తాను ఆమెకు ఇష్టమైనవి కొంటానన్నా ఆమె తిరస్కరించింది....

మొలక లెత్తుతున్న కోరికల్ని మొదలంటా తుంచేస్తోంది.... విశ్వం పూర్తిగా గాయపడ్డాడు.... సహనం చచ్చిపోయింది....శాంతి లభించటం లేదు.... ఎవరో అయితే తనితగా బాధపడేవాడు కాదు. మంజుల తానుప్రేమించాడు .... గాఢంగా ప్రేమించాడు.

మనశ్శాంతికోసం విశ్వం తన మేనత్త ఊరికి వెళ్ళాడొకసారి. మేనత్త పచ్చని బయళ్ళు, దూరాన పారాడే సాయంసంధ్యా కిరణాలు. లీలగా, అలలు అలలు సాగివచ్చి పల్లెపాట ఆల్లరాన్ని కలిగించే చల్లగాలి .... తా శాంతి కళ్ళాతైనా లభిస్తుందని వచ్చాడు.

మంజుల గురించే ఆలోచిస్తూ పొలాల వెళ్ళగా నడుస్తున్నాడు. మేనత్త కూతురు మల్లిక మెల్లిగా వెనకవిశ్వంవేపు చూస్తూ నడుస్తోంది.

చూడకుండా గుంటలో కాలుపెట్టడంవల్ల కూలబడ్డాడు విశ్వం.గలగలా, కొండవాగు ప్రవాహంలా నవ్వింది మల్లిక. బాబకు సహాయం పట్టి లేవనెత్తింది.... చిరు నవ్వుతో మల్లికను చూశాడు.... మళ్ళీ నవ్వింది విశ్వం. భుజమీద చేయి వేసి లాగుకొని కొంగులో ముఖం దాచుకుని నవ్వింది!

నిదురించిన తలపులు మేల్కొన్నాయ్ తీగలు తెగిన వీణ రాగాన్ని స్వరించింది.

ఉద్రేకంగా, రెండు చేతుల్లో ఆమెను గట్టిగా బంధించి 'మల్లికా!' అన్నాడు అమాయకంగా, స్వచ్ఛంగా నవ్వుతోన్న ఆమె కన్నుల్లోకినిరాశగా నిస్పృహగా చూసి వదలిపెట్టాడు.

'హమించు మల్లికా!' అంటూ కొంత దూరం నడచి చెట్టుక్రిందకూర్చున్నాడు. వెనక్కు చేతులానించి తన ఆశలా అన్నిస్తున్న సూర్యుణ్ని చూస్తూ.... చూస్తూండగానే కళ్ళల్లో నీళ్ళు నిండాయి....

అనుభవించాలనుకున్న ఆనందం చిన్న శాంతి లభించకపోతే ఎంత అల్లాడిపోతారో కొందరు అమాయకులు!

మల్లిని కిదేమి అర్థంకావటం లేదు.... తనూ కొంత చదువుకుంది. మనుషుల నర్థం చేసుకునే సహృదయం తనకుంది. అంతగా మాట్లాడకపోయినా అర్థవంతమైన రెండు మాటలు అవసరాన్నిబట్టి మాట్లాడటం తెలుసు.

బావలాంటి మూర్తి ఎందుకు బాధపడ్తున్నాడో!

మెత్తని నొక్కుల జుట్టు చక్కని నుదురుప్రశాంతగంభీరమైన ముఖంలో విషాదం....కలలువండలేదనా ఆకన్నుల్లో కన్నీళ్ళు! తదేకంగా చూస్తోందిఆతన్ని.

మల్లిక విశ్వం కంటే చిన్నది. అనుభవం లేనిది ఆతనేదుస్తూంటే, తోచక ఆమెకూ దుఃఖం వస్తోంటే ఆవుకోవటానికి ప్రయత్నిస్తోంది.... గాఢదికంగా 'బావా!' అని మాత్రం అనగల్గిందితనను చూడమన్నట్లు....

ఉలిక్కిపడి మల్లికను చూశాడు. 'ఛ! నీవెందుకేడుస్తున్నావ్?....నేనేదో జ్ఞాపకంవచ్చే....'అంటూమల్లికముఖాన్ని చేతుల్లో పట్టుకొని మెత్తగా తుడిచి"పద! చీకటి పడుతోంది. ఇంటికి వెళ్దాం' అంటూ సాయాతనిచ్చి పరధ్యానంగా లేపబ్బాడు.

మల్లిక లేచి నిలబడింది.... మౌనంగా ఇద్దరూ నడుస్తున్నారు. సన్నగా చీకట్లు ముసురుకుంటున్నాయి. లేత వెన్నెల కిరణాలు ఇవుడివుడే తరుముతున్నాయి వాటిని.

'మల్లికా! మనసులో ఉంచుకోకు....' అంటూ గదిలో వెళ్ళిపోయాడు విశ్వం ఆమె మాటాడనేలేదు....ఆలోచిస్తోంది.

పరువు పేద ఆరుబయట పడుకున్న విశ్వానికి మళ్ళీ ఆలోచనలు జీవిత మంతా అనంతృప్తే....కలలన్నీ ఎంత మామూలయ్యాయి. హాయిగా ఉండాలన ప్రయత్నించి ఓడిపోతున్నాడు. తన మనసు.

మరునాడు మల్లిక కేమీచెప్పకుండానే విశ్వం వెళ్ళిపోయాడు. విశ్వం వెళ్ళిపోయాక మల్లిక అంతా పోగొట్టుకున్నదానివలె దిగులుపడ్డది. 'విషాదం చాలా అందంగా ఉంటుంది'ని మొదటిసారిగా అందుకుంది బావద్వారా. మరచిపోవాలని ప్రయత్నం చేసినా మరచిపోలేదేమో జీవితాంతం .... ఏమైనా సరే బావకు ఉత్తరం వ్రాయాలి! బావ మనసు తనను అర్థం చేసుకోవాలి!!

చాలా అందంగా వ్రాసింది ఉత్తరం. అంతరంగంలోని ఆరాటాన్ని,ఆరాధనా తపనమా వెల్లడి చేసింది.

"చేవేడుస్తే నీవేం చేశావు బావా?..

శశిరాజు

కన్నీళ్ళను మెత్తగా తుడిచావు నీవేడిస్తే నీ కన్నీళ్ళను నేను తుడవగూడదా?.... నాకు అలా అనిపించదనుకున్నావా, బావా?"

విశ్వం హృదయాన్ని ఈ మాటలు చలించివేశాయి. మల్లికమనసులోఉన్న అనురాగాన వేళానికి ఆవేగానికి రెండు కన్నీటి బొట్లు రాలాయి. ఎక్కడదీ శాంతి అద్భుతమైన సంతృప్తీ. ఆనందం? ఏమిటీ అనుభూతి!

వెంటనే జవాబు వ్రాశాడు. తను అనాదు చెప్పదలచుకున్న దంతా వ్రాశాడు. చివర్న రెండు మాటలు....

"మల్లికా! నీ అమాయక హృదయ సాన్నిధ్యంలో ఏదో అపూర్వమైన శాంతి లభించింది .... ఏదో మధురానుభూతి! అయినా అందని అపారకులి లాంటి నాయికవు నీవు. దూరంగా ఉంటే చెప్పెలవింపే మధ్యామూర్తివి! మల్లికా....ఇంకా నీం వ్రాయనుగుఈ పత్రం చదివి నీకేమనిపిస్తే అదివ్రాయి...."

మల్లిక ఆనందానికి అవధులు లేవు బావ నన్నర్థం చేసుకున్నాడు! బావను నేన లాలించలేనా?.... ఆకర్షణీయంగా విచ్చుకున్న కుసుమాన్ని ఎందుకు వాడనియ్యాలి....అయినా తన హృదయం తన్ను 'ఇంకొకర్ని బాధ పెట్టావని' నిందించగూడదు.

"బావా! ఒకరు మనసు అర్థం చేసుకోలేదే అనే తపన కంటే వారినే అర్థం చేసుకోవటం ముఖ్యం.... నీకాళక్తి లేకపోతే నేనున్నాను.... నా నుండి నీవాశించినదానికోసం వెనుకంజ వేస్తే నేను బాధపడ్తానేమో!.... ఇది నా జీవితానికి సార్థకత తెచ్చుకోవటం తప్పితే 'స్వార్థం' కాదంటాను బావా! ఒకవేళ స్వార్థమయినా అది నా నుండి నేను తీసివేసుకోలేనిది కావచు. నీకోసంనిరీక్షించడంలో గల ఆనందాన్ని నే నెక్కడ పొందగలను?"

విశ్వం దీనికి జవాబు వ్రాయలేదు. తనే వెళ్ళాడు. మల్లికను ఆనందంగా హృదయంమీద అన్నుకొని అక్రమపుల్ని రాల్చాడు.

ఆమె ముఖాన్ని చేతుల్లో ఉంచుకొని దీక్షగా, పరీక్షగాచూస్తూ"ఇన్నిరోజులు నన్ను స్వార్థానికుపయోగించుకునే వారైనా లేరే అని బాధపడ్డాను. ఈనాడు నీవు స్వార్థానికుపయోగించుకుంటే అది నాకు వరమే మల్లికా!" అన్నాడు.

"బావా!" అంటూ అతని ఎడదపై వాలిపోయి ఆనందాశ్రువుల్ని రాల్చింది. మల్లికను చాలాసేపు అలాగే హత్తుకొని శాంతంగా "మల్లిగా! ఇప్పుడు, ఈ క్షణాన నీకేమనిపిస్తోంది?"అన్నాడు.

"పూజించుకున్న స్వామి చరణాంతమైన పుష్పాన్ని అనుకుంటున్నాను.... వరం కోసం కాదు! తరువాత నలిగితే నేం? నశిస్తేనేం?"

హఠాత్తుగా మల్లిక ముఖాన్ని చేతుల్లో ఉంచుకుని ఏదో చెబుతున్నట్లుగా అశ్రువుతో 'భవిష్యత్తు మాకేమిటి మల్లికా!' అన్నాడు.

కోటి మొగ్గలు ఒక్కసారి వికసించినట్లుగా నవ్వింది."బావీనన్న అని ఇక్కడే

(మిగతా కవ పేజీలో)

భాగవతమందలి పాత్రల తీరు

తేరాల సత్యనారాయణశర్మ

స్ఫోతనది ప్రత్యక్షానుభూతి కలిగిన కవితారచన. కనుక ఈతని పాత్రల తీరు అందుకనుగుణముగానుండుట సహజమగు విషయములు. కవితకు ప్రతిభావ్యుత్పత్తులుగావలసి యుండుట నిర్వివాదము విటికిరోడు-పోతనకు భక్త్యావేశముచే ప్రత్యక్షానుభూతి గూడా యున్నది. కనుక ఈతని పాత్రలకు కల్పనలకు, భక్తి తత్వమునకు- రసనిష్ఠి గలుగుట అపూర్వమైనవిషయము గనుకనే "పలికెడిది భాగవతమట పలికించు విభుండురా మభద్రుండట నే పలికిన భవహరమగునటపలికెద వేరొండు గాథపలుకగనేలా" అనిఅంటూ తన అనుభవాన్ని కావ్యమంతటా కోడించివేసెను.

పాత్రలు-వాటి ఆత్మస్పందనలు

భక్తిరసావేశాలతో పొంగిపోయేటట్లు కనుపించే ఈతని పాత్రలు. భక్త ప్రహ్లాద, గజేంద్ర, రుక్మిణి. కుచేలురు. వీనిలో ఏ పాత్రల ఆత్మలు మనము పరిశీలించినా భక్తికోవాని ఆత్మలు స్పందించుచుండుట చూడగలము. ఇది పరికించుడు.

"నల్లనివాడు, పద్మనయనంబులవాడు. కృపారసంబు పైజల్లెడువాడు మౌళి పరిస్ఫురిత వింఛమువాడు. నవ్వు రాజిల్లెడు మోముపాడొకడు చెల్వల మానసధనంబు దోచెనో మల్లియలార! మీ పాదలమాటున లేదుగదమ్మ చెప్పరే!

ఇక ఈ భక్తి పాత్ర సకలాంధ్రవలి కాన్ని భక్త్యావేశంతో ముంచెత్తివేసింది.

హిరణ్యకశిపుడు:— "పోద్యంబయ్యెడి నింతశాలమరిగెన్ —

పద్యం బొక్కటిచెప్పి సార్థముగ దాత్పర్యంబు కాంపుమా."

"నీ నున్న మెత్తరు-సమగన్న తుళ్ళడి కవరి పోక్కట్టుమాలువలే:

అని ప్రశ్నిస్తే అందుకు ప్రహ్లాదుడు చెప్పే సమాధానము:

"చదివించిరి నను గురువులు-చదువులలో మర్మమెల్ల చదివితి తండ్రీ!"

"తను హృద్యాపల సళ్యమున్, శ్రవణమున్. దాసత్వమున్ వందనార్చనముల్ సేవయు నాత్మలో నెలుకయున్ సంకీర్తనల్ చింతన బనునీ తొమ్మిదిభక్తిమార్గముల సర్వాత్మున్ హరిన్ నమ్మి సజ్జనుడై యుండుట భద్రమంచు దలతున్ సత్యంబు దైత్యోత్తమా!"

"కమలాక్షునర్చించు కరములు కరములు.శ్రీనాథువర్ణించు జిహ్వ జిహ్వ-హరిజేరుమనియెడి తండ్రి తండ్రి"

"కంఠాక్షునకుగాని కాయంబు కాయమే. పవనగుంఠిత చర్మ భస్త్రి గాక"

సర్వవ్యాపకత్వాన్ని నిరూపించిన ఈతని భక్తి తత్వము మనము ఈతని గజేంద్రుని "ఆర్తి"లో చూడగలము. దీనితో ఇది మానవ అవధిని గూడా దాటిపోయింది.

"లావొక్కింతయులేదు, ధైర్యము విలోలంబయ్యె బ్రాణంబులున్ శావుల్ దప్పెను. మూర్ఛవచ్చె. దనువొందకెక్కి, శ్రమంబయ్యెడికి నీకెక్కువ నిజనివాసం బెయింగ మన్నియిందుండగుకి తీసుకుపోవుము! ఓ జగన్నాథా! సంసారతారకా!"

బయ్యెద కొంగొ కింత కొలనం దోడి శరాసారమున్, దరవో సామృత పాముమున్ గురియుచున్ దవ్వంగి కేకిరాజు

ఉ. హరి. 1. అ.

పోతన:- "పరుజాచున్ వరుజాచు కొంపవలరింపన్ రోషరా గోదయా విరత భ్రూకుటి మంద హాసముతో వీరంబు శృంగారమున్ జరగన్ గమ్మల గెంపు సొంపు బరగం జండాస్త్ర పరిదో హాసున్ నిరసాలోక సమూహాసున్ నెలవుచున్ జంద్రాస్య హేలాగతిన్:

(2) పాల్కురికి:— ద్విపద "ఓ రాజ్ఞి లోపల గ్రీడి చు హంప, గోరువే పడియల నీరు దావంగ?

జూత ఫలంబుల జుంబించు చిలుక-జాతి బూరు (మాని)వండ్లుగన్గొనుచె?"

పోతన:- "మందార మకరంద మాధుర్యమును గ్రోలు. మధువంబు వోవునే మదనములకు, నిర్మల మంజాకిని విచికల దూగు రాయంచ చమ రాజ రంగిణులకు?.... చిత్త మేరితి నిత్తరంబు జేర నేర్చు? వినుత గుణశీల ! మాటలు వేయునేల?"

(3) భాస్కరుడు:— "పాటిత దనత్వ వన వాటిక నిర్ధ బలావరుడు గాటక గ్రంథిల త్రుకుటి గాఢ గ్రూరశారశా, నాటక నాంత్ర పరిణద్ధ శవప్రపతత్ క్రిమిచ్ఛుట రక్తసిత్త పటుఖేటక దాటక రయ్యెడన్" జాం. 261.

పోతన:— "సవ రత్నార్థము తం బవజని విశ్వామిత్రుడుం దోడరా ఇ శీలం దునుమాడె రాముడదయుండై బాలుడై కుంతల చ్ఛవి సంపజ్జిత పోట కంగవట భాసా విస్ఫుర స్నాటకన్ జవళిన్నార్యమ ఘోటకంగర విరాజత్ఖటకం దాటకన్:

ఆంధ్ర దేశంలో భక్తితత్వాన్ని విరివిగా వ్యాపింపజేసి తరింపజేసి ఖ్యాతి పొందిన వారు ముగ్గురే యున్నారు. వారిలో ప్రథముడు భక్త రామదాసు. రామనామ తారక మంత్రముచే తరింపతరింపజేసెను. రెండవ వారు మనమహాభక్త పోతనయే. ఇతను కావ్య నిర్మాణదక్షుడు.

ఇక మూడవ వాడు భక్త్యాగమ్యుడు సంగీతముచేత ఈతడు భక్తిసిద్ధి పొందిన సిద్ధ పురుషుడు. ఈ విధంగా భక్తిలో మార్గాలు వేర్వేరైన మహాను భావులు అవతరించి యున్నారు.

భాషా వాఙ్మయమున మన కావ్యజగతుకు కన్నట్టి విశిష్టం తక్కిన భాషలేక పోవుటచేత పోతనవంటి మహాభక్తుడు లోకంలో "సభూతో నభవిష్యతి" అని ఇచ్చట చెప్పవలసి వచ్చినది. ఇందు కేమాత్రము సందేహము లేదని మీరనవరా? అనెదరు.

జంతు సంక్షేమం: మన కర్తవ్యం

శశిరాజు

ప్రపంచంలో గల ఏదేశ ప్రభుత్వం ఏయని ఒకానొక విశిష్ట కార్యం మన జాతీయ ప్రభుత్వం చేసింది. జంతు సంక్షేమానికి గాను ఒకబోర్డును ప్రభుత్వపు అధ్యక్షుల్లో ఏర్పాటు చేయగలిగిన ఘనమైన ప్రతిష్ఠ మన ప్రభుత్వానికే దక్కింది. ప్రపంచంలో ఎన్నో దేశాలున్నాయి. ప్రతి దేశానికి ఒక ప్రభుత్వం అంటూ వుంటే. కాని మనప్రభుత్వం వలె ఏదేశ ప్రభుత్వమూ జంతు సంక్షేమాన్ని గుర్తించలేదు. జంతువులు మన వంటివే మనవలె స్వేచ్ఛగాస్వతంత్రంగా జీవించుటకు వాటికిగల సహజ జన్మసిద్ధ అధికారాన్ని ఆశోకచక్రవర్తిచక్రాన్నే చిహ్నాంగా. ఆమహనీయుని సిద్ధాంతాలనే ఆదర్శంగా పెట్టుకొనిన మన ప్రభుత్వం గుర్తించడంలో ఆశ్చర్యంఏమాత్రం లేదు. 1960వ సంవత్సరంలోజీవహింసా నివారణ బిల్లు శాసనరూపం దాల్చి అమలులోనికి వచ్చింది. సదరుశాసనం సరిగా అమలు పరుచుటకు గాను, జంతువుల పట్ల ప్రజలెవరును క్రౌర్యంగా ప్రవర్తించకుండా యుండేటట్లు జీవకారుణ్య సంస్థల ద్వారా ప్రచార ప్రబోధాలు జరిపించుటకు గాను 1962 వ సంవత్సరం మార్చి 19వ తేదీన జంతు సంక్షేమ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ ఆహార, వ్యవసాయశాఖకు అనుబంధంగా ఏర్పాటు కాబడిన యీ కేంద్రానికి పద్మవిభూషణ శ్రీమతి రుక్మిణిదేవి అరండేలుగారు అధ్యక్షులుగా యుంటున్నారు.

ప్రతి సంవత్సరం జనవరి 14 నుండి 20 వ తేదీవరకు దేశమంతటా జంతు సంక్షేమ వారోత్సవాలు జరిపించుటకు జంతు సంక్షేమ కేంద్రం నిశ్చయించింది. యావద్భారత దేశంలో యీ సంవత్సరం జనవరి 14 నుండి 20వ తేదీవరకు యీ వారోత్సవాలు మూడవ వర్షంగా నిర్వహింపబడుచున్నాయి.

జనవరి 14 సంక్రాతి క్రొత్త పంట యింటికి రావడంతో కర్షకులుఆనందంతో పరవళించే వర్షదినమది. కర్షకులేకాదు. దేశంలో వుంటున్న ఆబాల గోపాలం ఉల్లాసపడే శుభదినమది. అందరు ఆనందంగా యుండే యీ పండుగల వారంలోనే జంతు సంక్షేమ వారోత్సవాలు జరిపించుటకు నిశ్చయించడం కడుముదావహం.

బాధ పడుచున్న జంతువుల గూర్చి ప్రజలలోచించేటట్లు. వాటి బాధా నిర్మూలనార్థం మాట్లాడేటట్లు. వాటి పీడా నివారణార్థం పూనుకొనే టట్లు ప్రజాబాహుళ్యంలో ఉత్సాహాన్ని రేకెత్తించాలనే సంకల్పమే యీ జంతు సంక్షేమ వారోత్సవాలు జరిపించుటలో గల ఉద్దేశం.

జంతువులనుహింసించకుండా యుండుటయేకాదు. వాటిని ప్రేమతో కూడిన చల్లదనిచూపుతో చూడాలి. మన పిల్లల నెంత అల్లారు ముద్దుగా చూస్తున్నామో వాటివట్ల కూడా మనం అట్లాగుసే చూడాలి. పసిపిల్లలైన పరైనా దారుణం జరిగితే దానిని చూచి చూడటంతోడనే మన మాదారుణం జరిపే వారిని ఎదుర్కొనుటకు సందేహించం. పిల్లవాడు మన యావన్మందికి ప్రేమపాత్రుడు గనుక. లేక్షాయంలోయున్న మాయామర్మములే మాత్రం యెరుగని అపసివాడు క్రౌర్యానికి గురియై బాధపడటం మనం చూడలేం గనుక. జంతువులు యింతకంటే ఎక్కువ అమాయకమైనవి. అవి తమ బాధలను మనకే మాత్రం వ్యక్తం చేయలేవు. తమభావాలను మనకు అర్థం కాగల భాషలో అవి వ్యక్తం చేయలేక పోవడం తమకు శాపమే అవిరక్షించుకొనలేక పోవడం మొదలైన వాటివల్ల అవి మననుండి నిష్పక్షపాతమైన ప్రేమను, మన ఆదరణను కోరుతున్నాయని చెప్పవచ్చును.

"అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవచ" అన్నారు శ్రీమద్భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ అర్జునునితో సర్వభూతాలతోటి యెడల ద్వేషభావం లేకుండా యుండుటయే గాక, మైత్రి, కారుణ్య భావాలను పెంపొందింప చేసుకొనుట అత్యావశ్యకమని యుగపురుషుడు శ్రీ కృష్ణుడు ప్రబోధిస్తున్నాడు. ఇది ఒక్క అర్జునుని నిమిత్తమే చెప్పలేదు. విశ్వమందలి యావత్ప్రజా నీకానికి యీ ప్రబోధం వర్తిస్తుంది. అర్జునుని కేవలం నిమిత్త మాత్రంగా పెట్టుకొని శ్రీ కృష్ణుడుపలికిన అమృత వాక్కు అది.

మన రాష్ట్ర పిత గాంధీజీకూడా 1923వ సంవత్సరంలో ఢిల్లీలోటిక్సియా మెడికల్ కాలేజీకి ప్రారంభోత్సవం చేస్తూ "తోటిజీవులపై మనం కనీసం చూపవలసిన దయాభిమానాలను చూపలేకపోతే ప్రతిరోజు మనలను ఆశీర్వదించమని, కరుణించమని మనం చేసే దైవప్రార్థనలు వృథా"అన్నారు. దైవకృప మనపై ప్రసరింపచేసుకోవాలంటే అదైవ సంచరాచర ప్రాణికోటిలో నిండి నిబిడీకృతమై యున్నాడు గాన ప్రాణిని వివిధంగానూహింసించకుండా మెలగడం ముఖ్యం.

అన్నిరకాల జంతువులు మనకు ఏదో విధంగా సేవచేస్తూనే ఉన్నాయి. జంతువులలో ముఖ్యంగా గోవును ప్రతి భారతీయుడు ప్రతిప్రాణిగాభావిస్తాడు. మన భారత దేశంలో గోవుకు మాతృస్థానం యివ్వబడింది. మనలను కనిన మాతృదేవివంవత్సరంవరకే మనకుపాలు యివ్వగలుతుంది. ఆతర్వాత ఆమెకు పస్త్యం వుండదు. పాలు కుడవడానికి పిగ్గుపడతాం. కాని గోవువంగతి చూడండి. తనదూడకు యిచ్చినట్లే మనకు కూడా పాలు యిస్తుంది. ఎంత వయస్సులో మనం చేరుకున్నప్పటికిని పాలుకుండి పెరుగు, పెరుగుకుండి వెన్న, వెన్నకుండి నెయ్యి మార్చుకొని రకరకాల పిండివంటలు తయారు చేసుకొని కమ్మగా తృప్తితీరా మనం భోజనం చేయకల్గుతున్నాం. ఈ దృష్టితో చూస్తే గోవుతల్లికంటే గొప్పదిగా గోచరిస్తుంది బహుశా యిందుకే "గావో విశ్వస్యమాతరః" అన్నారు మనపెద్దలు. ప్రతితల్లి తనుకనినబిడ్డలకే తల్లిభాగాలదు, ఆమె వాత్సల్యం ఆమె సంతతి వరకే పరిమితంగమక. అవుమాత్రం అట్లాగాక నిఖిల విశ్వానికే జననిఅంటే అతిశయోక్తి కానేరదు.

"గోబ్రాహ్మణేభ్యః శుభమస్తునిత్యం" అని హిందువులు తాము చేయు సంధ్యా వందనంలో ఉచ్చరిస్తుంటారు. అగ్రవర్ణాల వారైన బ్రాహ్మణులకంటే గోవుకు ప్రథమస్థానం యిచ్చి నిత్యం అది శుభంగావుండాలని అనుదినం మనం చేసే దైవప్రార్థనలో పరాభవురుని వేడుకొనుటను బట్టి భారతీయులైన మనకు గోవుపట్ల ఎటువంటి భక్తిప్రపత్తులు వున్నాయో రూఢి అవుతుంది.

"జంతువులతోనే నాకెక్కువ సంబంధం. కుక్కలనిన నాకెప్పుడును ప్రీతి. భూతదయ కలిగియుండవలెనని మన వారి వేదాంత మెంత బోధించినను తరచు హిందువులు అతినిర్లక్ష్యముగాను, జంతువులయెడల క్రూరంగాను యుందురు" అని వాపారు దివికేగిన మన ప్రియతమ నాయకుడు నెహ్రూ పండితుడు తన "డిస్కవరీ ఆఫ్ ఇండియా" అనే గ్రంథంలో. పోరు లేని జంతుజాలమును మనమెంతగా ప్రేమించాలని భావిస్తామో అంతగా చూడకపోవడం నెహ్రూ అమాత్యునకంతో ఆవేదన కలుగగా వైవాక్యంవ్రాసారు.

జంతు ప్రదర్శనశాలలో నోరులేని అమాయక మూగజీవాలను ఎంతగా హింసిస్తారో ఆదృశ్యం దయార్ద్ర హృదయులను కలతపరుస్తుంది. వాటికి నకాలంలో సరియగు పరిమాణంలో సక్రమమైన ఆహారాన్ని పెట్టరు. వాటికి ఆకలి తీరేవరకు ఆహారాన్ని పెట్టినచో అని మనకు లొంగి మసంచెప్పినట్లు మెలగవని తలంచి చాలా తక్కువ ఆహారాన్ని వాటికి పెడుతుంటారు. మనుష్యుల మనోరంజన కోసం యీ విధమైన హింసకు జంతువులను గురి చేయడం దారుణమని చెప్పక తప్పదు.

"ధైర్యమైనఆట, ప్రకాశవంతమైన ప్రదర్శనకు వెనుక నేను చూడకలిగినది అందమైనదికాదు. కీడుపొందిన ఒక జంతువును బాధపెడుతుంటే ఏమనిపి కూడా చూచి ఆనందపడడు. కానినేను అట్లా చూచాను. నిజానికి నేనట్లా చూచుకు తర్కిస్తు పొందాను. ఏ సాధారణ మానవుడు చూడకల్గినంతటి క్రూరత్వాన్ని. నిర్దాక్షిణ్యాన్ని చూచాను. ట్రయినింగ్ పొందిన జంతువులు స్టేజీమీద ఆడుతుంటే ప్రేక్షకులు పొందే ఆనందాన్ని చూచి ఒక్కొక్కప్పుడు దిగ్భ్రాంతుణ్ణి అయ్యేవాడిని. క్రూరత్వమే ఒక లలితకళగా వికసించింది అంటే అది ఒక కీడును పొందిన జంతువులలోనే. అని చెప్పకతప్పదు" అని తరచుగా జంతుప్రదర్శనలిచ్చే "జేక్" లండన్ అనేవ్యక్తి వ్రాసారు. ఇది అక్షరాలా నిజం.

మనవలె పుట్టి, మనవలె సుఖంగా జీవించ నభిలషించు జంతుజాలాన్ని చంప ప్రయత్నించడం, వాటిని గాయపరచడం. బాధించడం దీనిని ఆటగా చూస్తూమనం ఆనందించడం మనలో వున్న దని భావించే మానవత్వానికే గొడ్డలిపెట్టు.

మానీగలనుపట్టుకొని వాటి చివర గల తోకకు దారంకట్టి ఎగరవేయడం, కప్పలు నూతిలోడ్డుకువస్తే వాటిపై రాళ్లురువ్వడం యిత్యాది హింసాపూరిత కృత్యాలు చేయడంలో పిల్లలు ఎంతో ఆనందానుభూతిని పొందడం మిగుల విచారకరం.

కలరా, మశూచి యిత్యాది అంటువ్యాధులు దేవతల ఆగ్రహానికి గురైనప్పుడే వస్తుంటాయనే అంధ విశ్వాసానికి లోనైన నిరక్షర ప్రజానీకం తమవలే సుఖపూర్వకంగా జీవించగోరే జంతువులను పశులను అమ్మవారి అనుగ్రహాన్ని సంపాదించే దృష్టితో బలియివ్వడం నిజానికి ఏమానవుడామోదించ జాలని నీతిబాహ్యమైన దుష్కృత్యం. సంయుక్త మద్రాసు ప్రభుత్వం

(మిగతా 4వ పేజీలో)

ఆశ్చర్యకరమైన రూప మానసిక చిత్రణలు

"అలవైకుంఠ పురంబులో, నగరిలో బామూల సౌధంబు దావల-"

"పిరికిం జెప్పుడుశంఖచక్ర యుగముం జేదోయి పట్టింపడే పరివారంబును జీఱ దద్రిగపతిం బన్నింప డాకర్ణికాం తరపమ్